ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 28-07-2025 పేజీలు : 6

పోచమ్మ బోనాల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు

# కల్వకుంట కవిత








# కర్రు కాల్చి వాత పెట్టాలి

**కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిన మాజీ మంత్రి కేటీఆర్.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించాలి.**

**మాజీ మంత్రి కేటీఆర్**

**పరకాల, జూలై 28, (ప్రజా జ్యోతి):**
రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు వారి న్యాయమైన ప్రాధాన్యత ఇచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పరకాలలో లలితా కన్వెషన్ హాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిర్వహించిన పోచంపల్లి ఫౌండేషన్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లని మాజీ మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ గిఫ్ట్ ఏస్మైల్ ప్రొగ్రాం ద్వారా సేవా కార్యక్రమాలను చేడుతున్నందుకు సోదరుడు పోచంపల్లి శ్రీనివాసరెడ్డిని మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

మిగతా 6లో...

# కేటీఆర్... సిద్ధాంత పరంగా మాట్లాడాలి

**కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారు**

**రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల, జూలై 28, (ప్రజా జ్యోతి):**
కేటీఆర్ సిద్ధాంత పరంగా మాట్లాడాలి తప్ప ప్రజలను మభ్యపుచ్చి అబద్దాలను ప్రచారం చేయద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాలను లూటీ చేసింది టిఆర్ఎస్ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అని ఆయన చెప్పిన తప్పుడు మాటలతో కేటీఆర్ అబద్ధాలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.

మిగతా 5లో...

# నేడు స్వకృషి మహిళా డైరీ 23వ మహాసభ

**భీమదేవరపల్లి, జూలై 27 (ప్రజా జ్యోతి):**
నేడు ముల్కనూర్ మహిళా స్వకృషి డైరీ 23వ మహాసభ సంఘ కార్యాలయంలో నిర్వహించబడుతుందని డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి తెలిపారు.ముల్కనూరు సంఘ ప్రధాన కార్యాలయంలో స్వకృషి మహిళా డెయిరీ 23వ మహాసభ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.

మిగతా 4లో...



# వెంకటాపురం సి.ఐ గా ముత్యం రమేష్ బాధ్యతల స్వీకరణ

**వెంకటాపురం జులై 27 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీల్లో భాగంగా ఇంతకాలం వెంకటాపురం సిఐ గా బాధ్యతలు నిర్వహించిన బండారి కుమార్ బదిలీపై వెళ్లగా,ఆయన స్థానంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ముత్యం రమేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.



# భారతీయ జనతా పార్టీలో చేరికలు



**వెంకటాపురం జులై 27 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆదివారం బిజెపి నాయకులు దళిత మోర్చా మాజీ అధ్యక్షుడు కోగిల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల బూత్ కమిటీ బైటెక్ కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ హాజరయ్యారు.ఈ బైటెక్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వెంకటాపురం మండలంలో గల శాంతినగర్ కాలనీ యువకులు పార్టీలో చేరటం జరిగింది.వారికి వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్,సీనియర్ నాయకులు లక్ష్మీపతి,ఉప్పల కృష్ణమూర్తి,బొల్లె సునీల్,కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ..వెంకటాపురం మండలంలో ఉన్న బిజెపి నాయకులు,కార్యకర్తలు రాబోయే జడ్పీటిసి,ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండి ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశ,నిర్దేశం చేశారు.బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఎలక్షన్ బూత్ పరిధిలోని గ్రామ ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్,కోకిల నరేష్,మడకం రాజు,టింగ సురేష్,తాటి సంపత్, కోగిల రాజు,కోకిల సాయిచంద్,సూరీటి పండు,తాటి తరుణ్,సోడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్క శంకరయ్య సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట జూలై 27( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన లక్క శంకరయ్య ఏడాది క్రితం మృతి చెందారు. సంవత్సరిక కార్యక్రమమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు..అనంతరం లక్క కుమారస్వామి లక్క మహేందర్ లక్క విజేందర్ లను పరామర్శించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ చెవ్వ వెంకన్న లాలూ నాయక్ నారాయణ రెడ్డి చిట్టె రవి లింగస్వామి జయేందర్ రెడ్డి గుగులోతు నాని ఎల్లగౌడ్ లక్క రాజు గుంజే రమేష్ హంస నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**వెంకటాపురం జులై 27 (ప్రజాజ్యోతి) :**
ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని ఆదివాసి ప్రజలకు ఆ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో వివిధ ఆదివాసి సంఘాల నాయకులు సమావేశమ య్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఐక్య రాజ్యసమితి గుర్తించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న ఆదివాసి గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు.మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో మండలంలోని ఆదివాసి ప్రజలందరూ పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యనిర్వహణ తాల్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో చింత సోమరాజు,పూనెం



రామచంద్రరావు,గుర్రపు రామారావు,పూనేం చంటి పర్శిక సతీష్,గొంది హనుమంత్,రేగ గణేష్,కణితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణ్,ఉండంరామచంద్రప్రసాద్,తాటిచందర్రావు,సరస్వతి,క్రాంత్,పాయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తిలో పలు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం**

**రాయపర్తి జులై 27 ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యంఅర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లురాయపర్తి మండల కేంద్రంలోనీ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులుఅర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగ ఆదివారం ఎనగందుల కవితలు రాయపర్తి పట్టణానికి చెందిన మచ్చ స్వరూప,మల్యాల శోభారాణి,ఎనగందుల కవిత,జంపాల లక్ష్మి,సరికినేని నర్సమ్మ లకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలోలబ్ధిదారులు,స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నమాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రేడ్డి.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రేడ్డి మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నదని అన్నారు,ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పన చేస్తుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలలు నిజం చేస్తుందని,అర్హులు ఎవ్వరైనా ఇండ్ల మంజూరు కాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులందరికీ ప్రభుత్వం తప్పక ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు,నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే



యశస్విని ఎంతో కృషిచేస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు చారిత్రాత్మకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు%డ% ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నిలయ్య,ఆకుల సురేందర్రావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ రాయపర్తి పట్టణ ఉప సర్పంచ్ ఎండి మహిమూద్,గారే బిక్షపతి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మండల నాయకురాలు కాంచనపల్లి వనజరాణి,ఎండి ఉస్మాన్,మల్యాల నరసింహమూర్తి,ఉబ్బని అశోక్,కసరబోయిన సాయిలు, శ్రీనివాస్,ముద్రబోయిన వెంకన్న, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్,గుండమాల వెంకన్న సరికినేని సోమన్న మరియు లబ్ధిదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమా నీ అడ్రస్ ఎక్కడ కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు

**పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు.**

**20 రోజులుగా నిలిచి ఉన్న పారిశుధ్య పనులు ఆగ మేఘాల మీద చేస్తున్న వైనం**

**గ్రామపంచాయతీ చుట్టూ ఉన్న గడ్డి నీ తొలగించి కాగితాలను అంటూ పెడుతున్న సిబ్బంది .**

**సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

**ప్రజా జ్యోతి కథనానికి స్పందన.**
**రాయపర్తి జూలై 27 ప్రజా జ్యోతి :**
ఈనెల 27న ప్రజా జ్యోతిలో ప్రచురించబడిన పారిశుద్ధ్య మా ని అడ్రస్ ఎక్కడ? అనే కథనానికి స్పందించిన అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందినీ పురమాయించి గ్రామపంచాయతీ చుట్టు అడ్డదిడ్డంగా పెరిగిన గడ్డి, రోడ్లపై నిరుస్తున్న నీటిని వేసిన మట్టి కుప్పలను అగ మేఘాల మీద తొలగించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. గత కొంత కాలంగా పేరుకుపోయిన మురికి చెత్తాచెదారం పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు . ఈ






సందర్భంగా ప్రజా జ్యోతి కథనానికి అభినందనలు తెలిపారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో రోడ్లు వీధులు నీటి నిల్వలు లేకుండా చూడాలని గ్రామపంచాయతీ సిబ్బంది చక్కగా పనిచేసే ప్రజల అభిమానాన్ని పొందాలని వారు కోరారు. రాయపర్తి గ్రామపంచాయతీని పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

## - తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**వరంగల్ సిటీ, జులై 27(ప్రజాజ్యోతి):** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని కరీమాబాద్ బై పాస్ రోడ్ లోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు – మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో



కూడిన తరగతులను మీడియా అకాడమీ తరపున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు– మీడియా, ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళు _న్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం మాట్లాడుతూ భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్, ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్, తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

## -కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సభ్యులను అందచేత

**రాయపర్తి జూలై 27 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత కంతల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసి, అనంతరంనిరుపేద కుటుంబనికి చెందిన ఉడుంబా రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసి అనంతరంఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స తీసుకొన్న గద్దెల ఎల్లయ్య పరామర్శించి, ఫౌండేషన్ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి



ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి మాజీ దేవస్థానం డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, ఎండీ అక్బర్, చందు మల్లేష్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కుంటా రాంబాబు, పెద్దగోళ్ళ రాజు, ఐత రాజు, బందారి అశోక్, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, మైస వెంకటేశం, ఐత రవి, ఉబ్బని మధు, పిరని రవీందర్, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సాధించిన
# అశ్విత నుఅభినందించిన టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి జూలై 27 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన గారే కమలాకర్–వసుమతి దంపతుల కుమార్తె గారే అశ్విత ఇటీవల హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీట్ సాధించిన శుభ సందర్భంగా,చిన్నారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సంపాదించితల్లిదండ్రులకు,మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిందని,ప్రతిభ పేదరికానికి అడ్డు కాదని



నిరూపించిందన్నారు. అభినందనలోఆయన వెంట ఈ కార్యక్రమంలోరాయపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల ప్రభాకర్, మచ్చ నిలయ, ఆకుల సురేంద్రరావు, ఎండి నయీమ్, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**వెంకటాపురం జులై 27 (ప్రజాజ్యోతి) :** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసి నాయకులు అన్నారు.ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని రహదారులు భవనాలు అతిధి గృహంలో వివిధ సంఘాల నాయకులు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఐక్య రాజ్యసమితి గుర్తించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 వేడుకలు ఆదివాసి గ్రామాల్లో ప్రజలు జరుపుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల్లో మండలంలోని ఆదివాసి ప్రజలందరూ పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యనిర్వహణ తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో చింత సోమరాజు,పూనెం రామచంద్రరావు,గుర్రప రామారావు,పూనేం చంటి పర్శిక సతీష్,గొంది హనుమంత్,రేగ గణేష్,కణితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణ్ ,ఉండం రామచంద్ర ప్రసాద్,తాటి చంద్రరావు,సరస్వతి,క్రాంత్,పాయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రావణమాస నక్షత్ర దీక్ష లు



**భీమదేవరపల్లి, జులై 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష మాల ధారణ ఆదివారం ఘనంగా గురుస్వాములు మొగిలిపాలెం రాంబాబు ప్రారంభించారు . ఈ సందర్భంగా గురుస్వామి నక్షత్ర దీక్ష మాల ధారణ వ్యవస్థాపక గురుస్వామి మొగిలిపాలెం రాంబాబు భక్తులకు నక్షత్ర దీక్ష మాలధారణ గావించి దీక్షాదారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొగిలిపాలెం రాంబాబు గురుస్వామి మాట్లాడుతూ మాల ధారణ వలన రోగ శతాధిక ఆయుష్య శత్రు విమోచన పుత్ర లాభ ధన కనక ఆయురారోగ్యాలు కలుగునని ఇట్టి దీక్షను హనుమంతుడు కూడా తీసుకున్నట్టు స్కంద పురాణంలో చెప్పబడినది తెలిపియున్నారు. కొత్తకొండ గ్రామం శ్రీ వీరభద్రస్వామి దేవాలయం నందు 2004 సంవత్సరంలో అప్పటి కార్యనిర్వాహణాధికారి నిమ్మ సుదర్శన్ రెడ్డి చే ప్రారంభించిన శ్రీ వీరభద్రస్వామి నక్షత్రదీక్ష మాలాధారణ దిగ్విజయంగా కొనసాగుతుంది.ఈ దీక్షను నక్షత్ర సంఖ్యను బట్టి 27 రోజులుగా నిర్ణయించనైనది.ఈ యొక్క మాలాధారణ వలన రోగ, శతాధిక, ఆయుష్య, శత్రు విమోచన, పుత్ర లాభ, ధన, కనక, ఆయురారోగ్యాలు కలుగును. నక్షత్ర దీక్ష మాలధారణ చేసిన స్వాములకు మాజీ కార్యనిర్వాహణాధికారి నిమ్మ సుదర్శన్ రెడ్డి ఐదుగురికి వస్త్ర దానం చేశారు.అనంతరం నక్షత్ర దీక్ష మాలదారులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఈవో కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య ,ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్ శర్మ ,అర్చకులు వీరభద్రయ్య, రమేష్ , సందీప్,శరత్ చంద్ర ,శివకుమార్, శ్రావణ్, గురు ప్రసాద్, సిబ్బంది రవీందర్, శ్రీధర్ , రాజమౌళి, రాజు, రాజేందర్, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# మోడీ మాటల గారడితో ప్రజలను మత్తులో ముంచుతున్నాడు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి విమర్శ

**హసన్ పర్తి, జులై-27(ప్రజాజ్యోతి):**
ప్రధానమంత్రి మోడీ ప్రసంగాలు శబ్దాల హడావుడి తప్ప అసలు పనులు లేవని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సిపిఎం మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇవాళ ప్రజల కడుపునొప్పిగా మారాయి. దేశ ప్రజలకు భోజనం అందకపోయినా మోడీ ప్రసంగాల్లో మాత్రం వాగ్దానాలు పొంగిపొర్లుతున్నాయి. మాటల మాయతో ప్రజలను మత్తులో ఉంచే తంత్రం ఇది అని తీవ్రంగా విమర్శించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడి జీవనం అస్తవ్యస్తమవుతోంది. కేంద్రం కార్పొరేట్ వర్గాల కడుపునింపుతూనే ఉంది. దేశానికి సేవ చేయాల్సిన వ్యక్తి, దేశాన్ని కార్పొరేట్ లాభాలకు అప్పగించాడు. మోడీ పాలన ప్రజల పాలన కాదు, ఇది మిత్రవ్యవస్థల పాలన" అని వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి గబ్బెడ సతీష్ అధ్యక్షత




వహించారు. మండల కార్యదర్శి జి. రాములు, జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచేందర్, పుల్లా అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన మట్వాడ సిఐ

**వరంగల్ సిటీ, జూలై 27(ప్రజాజ్యోతి):**
శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మట్వాడ సీఐ ఎన్ కరుణాకర్ రావు రౌడీ షీటర్లను హెచ్చరించారు. ఆదివారం మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లరాదని వారికి హితవు పలికారు. పోలీసుల పరంగా పూర్తిస్థాయి నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన



వారిపై పిడి యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు స్వకృషి మహిళా డైరీ 23వ మహాసభ





**భీమదేవరపల్లి, జూలై 27 (ప్రజా జ్యోతి):**
నేడు ముల్కనూర్ మహిళా స్వకృషి డైరీ 23వ మహాసభ సంఘ కార్యాలయంలో నిర్వహించబడుతుందని డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి తెలిపారు. ముల్కనూరు సంఘ ప్రధాన కార్యాలయంలో స్వకృషి మహిళా డెయిరీ 23వ మహాసభ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ముల్కనూర్ సహకార సొసైటీ మహిళలను ఆర్థిక అభివృద్ధి లోకి తీసుకురావాలని 2002 లో ముల్కనూరు స్వకృషి మహిళా డెయిరీని ప్రారంభించారని తెలిపారు. నాణ్యమైన పాలను సరఫరా చేస్తూ అనతి కాలంలోనే నాలుగు జిల్లాల్లో వ్యాపారా విస్తరించిందని, ప్రస్తుతం 203 సంఘాలు 23,045 మంది సభ్యులు కలిగి ఉందన్నారు. ప్రతిరోజు 80 వేల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామ న్నారు. ఏటా రూ.200 కోట్ల వ్యాపారం చేస్తూ జాతీయ స్థాయి లో రెండుసార్లు ఉత్తమ సంఘం అవార్డు అందుకున్నట్లు కొత్త ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని వ్యా పారాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె వివరించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి జులై 27 / ప్రజా జ్యోతి /**
మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన దారా శంకరయ్య తల్లి ఇటీవల మరణించిన వారి కుటుంబాన్ని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తిని దేవయ్యను పరమశించి, వావిలాల గ్రామానికి చెందిన షీలా సోమయ్య, పాము సునీత, ముసుకు మల్లారెడ్డి, పెండ్లి సత్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరవాశించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ నియోజక వర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. వారితో మాజీ ప్రజా ప్రతినిధులు నల్ల నాగిరెడ్డి,పుస్కూరి శ్రీనివాసరావు, ముస్కు రాంబాబు,



కమ్మగాని నాగన్న, నాయకులు భాస్కర్,మాచర్ల ఎల్లయ్య, ఎడవెల్లి రమేష్, జంపాల రాజు, జోగు గోపి, సమ్మయ్య, కొమురయ్య బాధ్యత కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెంబర్తిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**హసన్ పర్తి,జూలై-28(ప్రజాజ్యోతి):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పెంబర్తి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్యడ గోపికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హసన్ పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జ్ కందుకూరి చంద్రమోహన్, పెంబర్తి-గంటూరుపల్లి స్థానిక సంస్థల ఇన్‌చార్జ్, ఎర్రగట్టుగుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ చింత లక్ష్మణ్ యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు చాతల్ల వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోకుండా ప్రజా వ్యతిరేక పాలన చేస్తోంది. ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు.
సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉట్కూరి సారయ్య, సీనియర్ నాయకులు సౌరం నాగరాజ్, పింగిలి ఇంద్రసేనారెడ్డి, వార్డు సభ్యులు బోనగాని రాజు గౌడ్, తీగల చిరంజీవి గౌడ్, తీగల కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షుడు బోనగాని చిరంజీవి గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు తాళ్లపెల్లి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు సౌరం శరత్, బుర్ర సాయి శ్రీకాంత్, కోతి సుధాకర్ గౌడ్, సౌరం సదానందం, ఇల్లందుల నరేష్, శ్రీనాథ్ గౌడ్, మడిపల్లి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొత్త కమిటీల ఎన్నికతదనంతరం బీఆర్ఎస్ పెంబర్తి గ్రామశాఖ యూత్,సోషల్ మీడియా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా బోనగాని కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా బుర్ర సాయి, సౌరం శరత్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా తాళ్లపెల్లి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర సాయి శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి సత్తా చాటాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) జులై 27:**
వచ్చే స్థానిక సంస్థల్లో బిజెపి బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు సత్తా చాటాలని నాగపురి రాజమౌళి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ సర్పంచ్ జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లలో గెలుపొందే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య తీగల జగ్గయ్య సుద్దాల వెంకట రాజ వీరు గొర్రె శశి గుండ సురేష్ మందల మొగిలి మండల జిల్లా నాయకులు మైదం శ్రీకాంత్ శ్రీహరి సదానందం గుర్రపు రవి కంచ కుమారస్వామి కత్తుల ఐలయ్య అనుపమ మహేష్ గొపగాని స్వామి అశోక్ చారి కథం రాజు వల్లాల ప్రవీణ్ బుర్రి తిరుపతి కచ్చు కుమార్ రాయని శ్రీనివాస్ గొపగాని రాజు కంసారాపూ ప్రభాకర్ చిన్నవేని సంపత్ వివేక్ పాలకుర్తి ప్రశాంత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శిగా చంద్రబాబు,రమేష్

**పాలకుర్తి జులై 27 / ప్రజా జ్యోతి/**


మండల కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్ను కోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా తరాల చంద్రబాబు ప్రధాన కార్యదర్శిగా మునిగెల రమేష్ల గౌరవ అధ్యక్షులుగా పంపర మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లేల బాలకృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పచ్చ కార్మికుల అభివృద్ధి కోసం చెరువులలో వేసే ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదు బదులు చెల్లించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో అధునాతన చేపల మార్కెట్లను నిర్మించాలని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు 10 లక్షల సహజ మరణానికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సొసైటీలకు 10 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని, 50 సంవ త్సరాలు దాటిన మత్స్య




కారులకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఎన్సీడీసీ ద్వారా మత్స్యకారులకు టు వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ ఇవ్వాలని అన్నారు. రిజర్వాయర్, చెరువు, కుంటలలో నాసు, ముండ్ల కంపను తొలగించాలని, రిజర్వాయర్ లో చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.

# ఆర్ఎస్ఐబిఆర్ తెలంగాణ రాష్ట్ర కో -ఆర్డినేటర్ గా డాక్టర్ భాస్కర్ పవార్

**-డాక్టర్ భాస్కర్ పవార్ ను అభినందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్**





**కొడకండ్ల జూలై 27, (ప్రజాజ్యోతి):-**

గోవా రాష్ట్రంలోని గౌరవాడ్డో కలగూట్ పట్టణంలో జరిగిన డ్రీమ్స్ అచీవ్మెంట్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా కొడకండ్ల మండలంలోని పెద్ద బావి తండాకు చెందిన డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ ఎన్నికయ్యారు. గత 20 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తునటువంటి సామజిక సేవ కార్యమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు, మల్టీ వరల్డ్ రికార్డుగా పేరొందారు. వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలలో పని చేస్తూ కన్స్యూమర్ రైట్స్, నిస్సహాయులకు, వయోవృద్ధులకు కనీస అవసరాలు తీర్చేవారు. అలాగే వరల్డ్ రికార్డ్స్ తో పాటు దాదాపు వివిధ కార్యక్రమంలో నేషనల్, ఇంటర్నేషనల్ విశిష్ట అవార్డులు వందకి పైగా పొందారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భారతీయ జనత పార్టీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్ ఆర్ఎస్ఐబిఆర్ డైరెక్టర్ హారిక సోషల్ జస్టిస్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ బోర్డు జాతీయ కో-ఆర్డినేటర్ కిషోర్ అమర్ కత్రి ఆయుష్మాన్, ఎఫ్.సి.ఐ ఖాది జాతీయ సభ్యులు సత్యనారాయణ ఆర్ఎస్ఐబిఆర్ జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2017- 2025 పే స్కేలు వెంటనే విడుదల చేయాలి

**టిజిఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం డిమాండ్**

**పరకాల జులై 27 ప్రజా జ్యోతి:**

పరకాల టీజిఎస్ ఆర్టీసీ బిసీ ఉద్యోగుల సంఘం ఆదివారం రోజు పరకాల గౌడ సంఘం ఆవరణలో అత్యవసర సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, రీజనల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ ,2017-2025 పే స్కేలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి డిమాండ్ చేశారు. శివరాత్రి దుర్గయ్య మాట్లాడుతూ పరకాల డిపో గేటు వద్ద మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. బీసీ ఉద్యోగులందరూ తమ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విధి నిర్వహణలో భాగంగా



ప్రయాణంలో ప్రయాణికుడి ప్రాణాలు కాపాడి సేవ చేసిన కండక్టర్ టి శోభ,ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ కే ప్రభాకర్, సెక్రటరీ అల్లి భీమన్న, దేవేందర్, ఎం స్వప్న, పి రాధిక, పలువురు పాల్గొన్నారు.

# వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ

**-బోనాల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత**



**చెన్నారావుపేట జూలై 27( ప్రజా జ్యోతి):**

చెన్నారావుపేట మండలం పాత ముదుంపురం గ్రామంలోనిర్వహించిన వేములపల్లి మొగిలిఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆదేశాల మేరకుజాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కవితక్క మాట్లాడుతూ పాత మధురం గ్రామ ప్రజలకు పోచమ్మ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.జాగృతి మాజీ అధ్యక్షులు మూడు రమేష్ నాయక్ కవితక్కకు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# ప్రజల గుండెల్లోనిలిచిన రాములు సార్



**తొర్రూరు, జులై 27 ( ప్రజా జ్యోతి ):**

వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన రాములు సార్ ప్రజల గుండెల్లో నిలిచారని తొర్రూరు మాజీ ఎంపీడీవో, మాజీ మున్సిపల్ కమిషనర్, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పెద్ద ముప్పారం గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్ తండ్రి రాములు దశదినకర్మ, సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొర్రూరు మండలం తో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల అధికారులు ప్రముఖులు రాములు సార్ కు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గుండె బాబు మాట్లాడుతూ ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు. ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ కోవకు చెందిన వ్యక్తి రాములు సార్ అని తెలిపారు. ఆయన విలువలతో, క్రమశిక్షణతో జీవితాన్ని గడిపాడని, సంతానాన్ని సమాజం గర్వించే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. రాములు సార్ అకాల మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అని తెలిపారు. అనంతరం గుండె బాబు కంటాయపాలెం గ్రామంలో గుంటుక శ్రీను మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అస్వస్థతకు గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్న తొర్రూరు మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ ను పరామర్శించారు.

# కేటీఆర్...సిద్ధాంత పరంగా మాట్లాడాలి

**కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారు.**

**రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



**పరకాల, జూలై 28, (ప్రజా జ్యోతి):**

కేటీఆర్ సిద్ధాంత పరంగా మాట్లాడాలి తప్ప ప్రజలను మభ్యపుచ్చి అబద్దాలను ప్రచారం చేయద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాలను లూటీ చేసింది టిఆర్ఎస్ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అని ఆయన చెప్పిన తప్పుడు మాటలతో కేటీఆర్ అబద్ధాలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఒక ముఖ్యమంత్రిని ఎలా సంబోధించాలో తెలవని వ్యక్తి వని మర్యాద ఇచ్చి పుచ్చుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. ఆంధ్ర నాయకత్వం కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు. ఏ వాగ్దానాన్ని నెరవేర్చని బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదు,దిగజారుడు రాజకీయాలతో దుర్మార్గంగా మాట్లాడుతున్నారు.కాళ్లకు చెప్పులు లేని అయ్యకు ఇన్ని వేల కోట్లు ఎక్కడ నుండి వచ్చాయి, అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుతున్నారని, క్రిమినల్ కు వత్తాసు పలుకుతున్న చల్ల ధర్మ రెడ్డి నీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

# కొప్పూర్ లో బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి పొన్నం

-ప్రజా గ్రంథాలయంలో బహుమతులు ప్రధానం చేసిన మంత్రి

-కొత్త కొండ లో త్రిశూల చౌరస్తా కు శంకుస్థాపన చేసిన మంత్రి





**భీమదేవరపల్ల, జూలై 27 ( ప్రజా జ్యోతి)::**
3.9 కోట్లతో నిర్మించిన నూతన బ్రిడ్జిని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఆదివారం మండలం లోని కొప్పూర్ లో కొప్పూర్ నుండి కొత్తపల్లి వెళ్ళే మార్గంలో 3.9 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. అదేవిధంగా ములకనూరు లోని ప్రజా గ్రంథాలయం లో కథోత్సవం -2025 లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,కవి అందె శ్రీ,ఇతర కవులు ,రచయితలు ముఖ్య నేతలు పాల్గొన్నారు. కొత్త కొండ లో శ్రీవీరభద్ర స్వామి దేవస్థానం వద్ద భారీ త్రిశూలం ఏర్పాటుకు మంత్రి పొన్న ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కె సి అర్ పాలనలో నాట్లప్పుడు.... కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు







**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (జూలై 27):**
రైతుబంధు కేసీఆర్ పాలనలో వరి నాట్లు వేసే సమయానికి పడితే కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు పడ్డాయని మాజీ మంత్రి బి అర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం మండలంలోని ఇస్సి పేట గ్రామంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్ తండ్రి కీర్తి శేషులు కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించాడు.రంగాపురం, ఇస్సిపేట గ్రామంలో మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో స్వాగతం పలికారు.గ్రామాల్లో పార్టీ జండా ఆవిష్కరించిన అనంతరం మండలకేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు 11 సార్లు 70 లక్షల మంది రైతుల ఖాతాలో 73 వేల కోట్ల రూపాయలు వేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులు వరి నాట్లు వేసే సమయానికి రైతుబంధు పడితే కాంగ్రెస్ పాలనలో పార్లమెంటు ఎన్నికలప్పుడు ఒకసారి ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నందున అందుకే రైతుబంధు వేశారన్నారు. అధికారం ఉంటుంది పోతుందని ప్రజాక్షేత్రంలో నాయకులు ఎప్పుడూ ఉంటారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. పెద్ద పెద్ద పదవులు చేసిన ప్రజలను మోసం చేస్తే ఎప్పటికీ మంచి జరుగుదన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ వాళ్ళను నమ్ముకుంటే రైతుబంధు రాం రాం చేసి ఇప్పటికే రెండు పంటలకు ఎగ్గొట్టినారన్నారు. రైతు సంబరాలు ఎందుకు జరుపుకుంటున్నారని బోనస్ ఎగ్గొట్టినందుకా యూరియా బస్తాల కోసం లైన్ లో నిలబడినందుకా సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా

# లిక్కర్ స్కాం రాణి

వీరనారిని రుద్రమను తాకడం సిగ్గుచేటు

- రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేస్తే కవిత పాపాలు పోతాయా
- విగ్రహం వద్దకు కవిత వచ్చి ముక్కు నేలకు రాయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- రుద్రమ దేవి విగ్రహానికి క్షీరాభిషేకం






**వరంగల్ సిటీ, జూలై 26(ప్రజాజ్యోతి):**లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ వీరనారి రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల చేయడం తెలంగాణ సమాజానికే అవమానమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం పోచమ్మ మైదాన్ లోని రాణి రుద్రమదేవి విగ్రహానికి రవికుమార్ క్షీరాభిషేకం చేశారు. వరంగల్ జిల్లా మహిళా మోర్చా, యువజన మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల కోసం పసిపాపను నడుముకు కట్టుకొని యుద్ధరంగంలో కదం తొక్కిన రుద్రమదేవికి లిక్కర్ వ్యాపారం చేస్తూ కోట్లు గడించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూలమాల వేయడం పెద్ద అపచారమని ఆరోపించారు. ఆమె విగ్రహం వద్దకు వచ్చినంత మాత్రాన కవిత చేసిన పాపాలు పోతాయి అనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో జైలుకు సైతం వెళ్లిన కవిత రాణి రుద్రమదేవి విగ్రహం వద్దకు వచ్చి ముక్కు నేలకు రాసి క్షమించమని కోరాలని డిమాండ్ చేశారు. ఆమె విగ్రహాన్ని తాకడం వీరనారిని అవమానించినట్టేనని గంట రవికుమార్ ధ్వజమెత్తారు. అందుకే మహిళ, యువ మోర్చా ఆధ్వర్యంలో రుద్రమదేవి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్టు స్పష్టం చేశారు. అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన కల్వకుంట్ల కుటుంబం మహనీయులు, అమరవీరుల విగ్రహాలను తాకే అర్హత లేదని రవికుమార్ ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే కవిత ఈ డ్రామాలు చేస్తోందని విమర్శించారు. వారు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు కవితను ఆమే కుటుంబాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో వరంగల్ నగర బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్రు కాల్చి వాత పెట్టాలి...

**(మొదటిపేజీ తరువాయి)**

అధికారంలో ఉన్నా..లేకున్నా..పదవుల్లో ఉన్నా లేకున్నాఇలాంటి సేవా కార్యక్రమాలు రాజకీయ జీవితంలో ఆత్మ సంతృప్తిని కలిగిస్తాయని అన్నారు. ఆరు గ్యారంటీలతో గారడీ చేసిన కాంగ్రెస్ నేతలను ఊర్లల్లో నిలదీయాలన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి గారడీ చేశారని.. రూ.4 వేలు ఇస్తామని ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. ఎక్కడ వచ్చాయి..? తులం బంగారం, రైతు బంధు రూ.15 వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఓట్ల సమయంలో రైతుబంధు వేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ అయ్యా జాగీరు కాదని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.





మహిళలనుద్దేశించి ప్రసంగించారు. జరుగబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించి అక్కున చేర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు.మీరుచూపించే ఆదరణ చూసిన కాంగ్రెసు నాయకులకు దిమ్మ తిరిగి ఒళ్ళు దగ్గర పెట్టుకోని పనిచేసేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, ఏనుగు రాకేష్ రెడ్డి,రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, టిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

